# ఇంటింటా వైద్యుడే లక్ష్యం

# మెడికో అబ్రాడ్

ప్రతి మధ్యతరగతి కుటుంబం నుంచీ ఒక డాక్టర్‌ని తయారుచేయడమే తమ సంస్థ లక్ష్యమని మెడికో అబ్రాడ్ అధినేత వి. రాజారామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విదేశాల్లో, ముఖ్యంగా తక్కువ ఖర్చులో చైనాలో అందుబాటులో ఉన్న మెడిసిన్ కోర్సులపట్ల అవగాహన కల్పించడంతో పాటు కన్సల్టెన్సీ సేవలు అందిస్తోంది. రాష్ట్రంలో 80 వేలకు పైగా విద్యార్థులు ఎంసెట్ మెడిసిన్ కోసం దరఖాస్తు చేసుకుంటుండగా, అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య మాత్రం నాలుగు వేల లోపే. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో భారమవుతున్న డొనేషన్ విధానం వల్ల మెడిసిన్‌పై ఆశలు చంపుకోలేని విద్యార్థులు విదేశీ మెడికల్ వర్సిటీలకు వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. ప్రఖ్యాత ఫరోజి స్టేట్ మెడికల్ వర్సిటీలో ఆరేళ్ల మెడిసిన్ కోర్సుకు రూ.10 లక్షలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒడెస్సా స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ ఉక్రెయిన్‌లో రూ.12 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. ఈ సంస్థలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనివేనని, ఇంగ్లీష్ మీడియంలో బోధన ఇంగ్లీష్ మీడియంలో ఉండటంతో మన విద్యార్థులకు అనువైనవని వివరించారు.